


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States




ఎపిపిఎస్సి కార్యదర్శిగా గురువారం ఎపిపిఎస్సి కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐఎఎస్ అధికారి పి.రాజబాబు. **వార్త ప్రభ, విజయవాడ**

సంపుటి : 24 | సంచిక : 42 ది. 11-04-2025 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల: రూ. 1/-

# పెట్టుబడుల సాధన ఫలితాలు క్షేత్ర స్థాయిలో కనిపించాలి

- ఉద్యోగాలు పొందిన వారి వివరాలతో త్వరలో పోర్టల్
- 5వ ఎస్.ఐ.పి.బి. సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే భూ కేటాయింపులు...మంత్రి లోకేష్ ప్రతిపాదనకు సీఎం అంగీకారం
- కొత్తగా రూ.31,167 కోట్లు పెట్టుబడులు, 32,633 ఉద్యోగాలు
- గత ప్రభుత్వంలో ఐదేళ్ల కాలంలో 5 ఎస్. ఐ.పి.బి.సమావేశాలు
- కూటమి ప్రభుత్వంలో 11 నెలల్లోనే 5 ఎస్.ఐ.పి.బి.సమావేశాలు

**అమరావతి, ఏప్రిల్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)** : రాష్ట్రానికి పెట్టుబడులు రావడం ఎంతముఖ్యమో... ఆ పెట్టుబడులు క్షేత్ర స్థాయిలో కార్యరూపం దాల్చడం కూడా అంతే ముఖ్యం అని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అనుకున్న సమయానికి ఆయా పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించడం అవసరమని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఏదైనా ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినప్పుడే...ఆ సంస్థ ఎప్పుడు ఉత్పత్తి ప్రారంభిస్తుందనే తేదీపై స్పష్టత తీసుకోవాలని చెప్పారు. ఆ తేదీకి అనుగుణంగా దశల వారీగా ప్రాజెక్టు పురోగతిని పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన 5వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 17 సంస్థల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఐ అండ్ సీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ, ఎనర్జీ తదితర రంగాల్లో పెట్టుబడులు వస్తున్నాయి. తాజా ప్రతిపాదనలతో రూ.31,167 కోట్ల పెట్టుబడులు, 32,633 మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇప్పటివరకు ఎన్ని సంస్థలు ఉత్పత్తి ప్రారంభించాయి... ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయనేది వివరణాత్మకంగా తదుపరి ఎస్ఐపిబి సమావేశంలో రిపోర్ట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఏ సంస్థ ఎవరెవరికి ఉద్యోగం ఇచ్చిందనే వివరాలతో పోర్టల్ కూడా రూపొందించాలని స్పష్టం చేశారు. సమావేశంలో పాల్గొన్న ఐటీ అండ్ హెఆర్డీ మినిస్టర్ లోకేష్... ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరలకే భూమి కేటాయింపులు జరిపేలా చూడాలని ముఖ్యమంత్రిని కోరారు. భూములు తక్కువ ధరకు ఇవ్వడం ద్వారా మరిన్ని ఐటీ కంపెనీలను ఆకట్టుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి అందుకుతగ్గట్టు ఐటీ పాలసీని సవరించి తీసుకురావాల్సిందిగా సూచించారు.




**ఇప్పటివరకు రూ.4,71,379 కోట్ల పెట్టుబడులు :** కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన 5 ఎస్ఐపీబీ సమావేశాల్లో 57 సంస్థలకు సంబంధించి రూ.4,71,379 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలపగా, మొత్తం 4,17,188 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో 5 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించగా, కూటమి ప్రభుత్వం వచ్చాక 5 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించడం విశేషం.

# చంద్రబాబు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు..

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్, ఏప్రిల్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఇది ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనదని, ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా, మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారని, కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారని అన్నారు.

**చంద్రబాబు ఒక బ్రాండ్...**ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని, ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారని, హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్‌ను గుర్తుంచుకుంటారని, అలాగే ఇవాళ తాను క్రియేట్ చేసిన తన బ్రాండ్ 'యంగ్ ఇండియా' మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామని అన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్ అని, నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నామన్నారు.

**దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీ..**ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమించుకున్నామని, ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నామని చెప్పారు. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందన్నారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి%ా% ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలని.. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. పోలీస్ స్కూల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యతని.. సామాజిక బాధ్యతగా ప్రైవేటు కంపెనీలు పోలీస్ స్కూల్‌కు ఆర్థిక సాయం అందించాలని కోరారు. పోలీస్ స్కూల్ కోసం రూ. 100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలని.. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# తెలంగాణ పర్యటకంలో పెట్టుబడులు పెట్టండి

## ఇన్వెస్టర్లకు మంత్రి జూపల్లి పిలుపు

**హైదరాబాద్, ఏప్రిల్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ పర్యాటక రంగం లో పెట్టుబడులు పెట్టాలని మంత్రి జూపల్లి కృష్ణారావు దక్షిణాసియా ఇన్వెస్టర్ల కు పిలుపునిచ్చారు. గురువారం ముంబయి పోవై లేక్లో జరిగిన దక్షిణాసియా 20వ హెూటల్స్ ఇన్వెస్ట్మెంట్ కాన్ఫరెన్స్లో తెలంగాణ పర్యటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ నూతన పర్యాటక విధానంతో తెలంగాణ ఆతిథ్య రంగంలో అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని పేర్కొన్నారు. తమ రాష్ట్రంలో పీపీపీ విధానంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని భావిస్తున్నట్టు వెల్లడించారు. రాష్ట్రానికొచ్చే పెట్టుబడిదారులకు మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలు కల్పించి పూర్తి సహకారం అందిస్తామని మంత్రి ప్రకటించారు. జాతీయ,



అంతర్జాతీయ పర్యాటకులకు తొలి గమ్యస్థానంగా తెలంగాణను నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాని తెలిపారు. పర్యాటకులను ఆకర్షించేలా రాష్ట్రంలో టెంపుల్, అడ్వెంచర్, ఎకో, హెరిటేజ్, మెడికల్, వెల్నెస్ టూరిజాన్ని అభివృద్ధి చేసేలా నూతన పర్యాటక విధానాన్ని రూపొందించాని వివరించారు. రాష్ట్రంలో 2030 నాటికి రూ.15 వేల కోట్ల పెట్టుబడుల సమీకరణ, 3 లక్షల ఉద్యోగాల కల్పన, రెట్టింపు వృద్ధి, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్య ఆధారంగా తెలంగాణను దేశంలో మొదటి ఐదు రాష్ట్రాల్లో ఒకటిగా నిలపాలనే ఆశయంతో పని చేస్తున్నామని మంత్రి జూపల్లి తెలియజేశారు.

# ఘనంగా ఎం. విఠల్ జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి,ఏప్రిల్10( వార్తా ప్రభ):** శేర్లింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ 121 హనుమాన్ నగర్ అధ్యక్షులు ఎం.విఠల్ జన్మదిన వేడుకలు కూకట్ పల్లి డివిజన్ పార్ట్ 1 అధ్యక్షులు శివ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అన్నారు. అనంతరం చుట్టుపక్కల కాలనీవాసులు,మిత్రులు శ్రేయోభిలాషులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి డివిజన్ పార్ట్ 1 అధ్యక్షులు శివకుమార్, టీ. నర్సింలు,ఏక్ నాథ్ దున్గే,శంకర్ సింగ్,కాసిం యాదవ్,శివ కుమార్,పరమేష్ గౌడ్,ఎర్రన్న,రాములు, వెంకట్ యాదవ్,రామ్ రెడ్డి,సతీష్,మల్లికార్జున్, అప్పారావు,లోహిత్,కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్, యార్డురోడ్డు, బ్లాక్ నెం.41, ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్-2 కాపురస్తురాలు షేక్ మస్తాన్‌వలి గారి కుమార్తె హిజేబు హిమబిందు అను నేను ది.02-04-2025వ తేదీన విజయవాడ పండిట్‌నెహ్రూ బస్టాండ్ నుండి స్కూటర్‌పై ఇంటికి వచ్చు సందర్భములో నా బండికి తగిలించి ఉన్న సంచిలో విజయవాడలో ది.21-09-2020న జారీచేసిన పాస్‌పోర్టు నెం.యు3293698 మరియు కొన్ని కాగితములు పోయినది. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియ జేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 9014177676

# ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలు, స్మార్ట్ టివి సదుపాయం: మంత్రి శ్రీధర్ బాబు




**హైదరాబాద్, ఏప్రిల్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**:రాష్ట్రం లోని 33 జిల్లాల్లోని ప్రతి ఇల్లు, కార్యాలయానికి తెలంగాణా ఫైబర్ నెట్ ద్వారా ఇంటర్నెట్ సేవలు కల్పించనున్నట్టు ఐటీ, పరిశ్రమల మంత్రి డీ. శ్రీధర్ బాబు వెల్లడించారు. బేగంపేటలో గురువారం నాడు టీ ఫైబర్ నూతన కార్యాలయాన్ని ప్రారంబించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. కేబుల్ అపరేటర్ల సహకారంతో లాస్ట్ మైలు వరకు టివి ఛానెల్స్ సదుపాయాలు కూడా కల్పిస్తామని తెలిపారు. టీవీ సెట్లను కంప్యూటరు మానిటర్ గా వినియోగించుకుని విద్యార్థులు ప్రయోజనం పొందేలా టెక్నాలజీ రూపొందించినట్టు శ్రీధర్ బాబు చెప్పారు. 'టీ ఫైబర్ ఇప్పటికే 424 మండలాల్లోని 8,891 గ్రామ పంచాయతీలను అనుసంధానం చేసింది. మరో 7,187 పంచాయతీలు సేవలు అందుకోవటానికి సిద్దంగా ఉన్నాయి. ఈ సంవత్సరం 30 వేల ప్రభుత్వ కార్యాలయాలకు కనెక్టివిటీ కల్పించాం. 2027 నాటికి 60 వేల కార్యాలయాలను అనుసంధానం చేస్తాం. టీ ఫైబర్ పేరుతో సేవలు అందిస్తుంది. కార్యక్రమంలో వ్యాపార భాగస్వాములతో 9 అవగాహన ఒప్పందాలపై సంతకాలు జరిగాయి'. ఈ సంధర్భంగా శ్రీధర్ బాబు టీ ఫైబర్ కొత్త లోగోను ఆవిష్కరించారు. 'తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించిన డేటాను సురక్షితంగా ఉంచగల సావరిన్ క్లౌడ్ ను మంత్రి ప్రారంభించారు. కేవలం వైర్లను జత చేయటం కాదు. ప్రజలను, వాళ్ళ ఆలోచనలను, అవకాశాలను కలుపుతున్నాం అని మంత్రి ప్రకటించారు. టీ ఫైబర్ కోసం కొత్త విజన్ డాక్యుమెంట్ ను ఆవిష్కరించారు. తెలంగాణా ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గా శ్రీధర్ బాబు బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఐటీ శాఖ డిప్యూటీ సెక్రెటరీ భవేష్ మిశ్రా, టీ ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్ పన్నేరు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# పేదలను ఇబ్బంది పెట్టకుండా మున్సిపాలిటీల ఆదాయం పెంచాలి

- మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాలి
- మున్సిపల్ కమిషనర్లు ఫీల్డ్ విజిట్ తప్పనిసరిగా చేయాలి
- అన్న క్యాంటీన్ల నిర్వహణ సజావుగా ఉండేలా సమీక్షించాలి
- మున్సిపాలిటీల రాబడిని రూ. 500 కోట్లకు పెంచినందుకు సిబ్బందికి ధన్యవాదాలు
- పొంగూరు నారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి




**విజయవాడ: ఏప్రిల్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**మున్సిపాలిటీలు పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజల అవసరాలు తీర్చడంలో అధికారులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ లో గురువారం మున్సిపల్ కమిషనర్ల రాష్ట్ర స్థాయి వర్క్ షాపు ను నిర్వహించారు. ఆ వర్క్ షాపుకు ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చే విధంగా మున్సిపాలిటీలు స్వయం సమృద్ధి సాధించి వారికి కావలసిన నిధులను వారే ఖర్చుపెట్టే విధంగా అన్ని మున్సిపాలిటీల్లో ట్యాక్స్ రాబడి పెంచేలా పనిచేయాలన్నారు. మున్సిపల్ శాఖపై ప్రజల్లో సంతృప్తి శాతం పెరిగేలా మున్సిపల్ కమిషనర్లు పనితీరు ఉండాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు శాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్ లతో పాటు త్రాగు నీరు, స్ట్రీట్ లైట్ లు, రోడ్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందన్నారు. పేదలను ఇబ్బంది పెట్టకుండా పన్నుల వసూళ్లు పెరిగేలా కృషి చేయాలన్నారు. గతేడాది కంటే ఈసంవత్సరం పన్నుల వసూళ్లు రూ. 500 కోట్లు ఎక్కువగా వసూలు చేసినందుకు మున్సిపల్ సిబ్బందికి మంత్రి అభినందనలు తెలియజేశారు. మున్సిపాలిటీల్లో రోజువారీ కార్యకలాపాలు నిర్వహణకు పన్నుల వసూలు చాలా కీలకం అన్నారు. పన్నుల ఆదాయంతో అనవసరమైన భవనాలు నిర్మించకుండా ఆ నిధులను ప్రజలకు కనీస వసతుల కల్పన కు మున్సిపాలిటీలు ఖర్చు చేయాలన్నారు. మున్సిపాలిటీల ఆదాయం ఆయా మున్సిపాలిటీలకు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. గుంటూరులో కుక్క కరిచి బాలుడు మృతి చెందడం చాలా బాధాకరం అన్నారు. 200 రోజుల లోపు కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తి చేసేలా దృష్టి పెట్టాలన్నారు. మున్సిపాల్టీల్లో ఎస్టాబ్లిష్ మెంట్ మరియు మౌలిక వసతుల కల్పనలో ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. నెల్లూరు మున్సిపాలిటీలో గత 2014-19 సంవత్సరాల్లో పన్నుల వసూళ్లలో మేము కొత్త విధానాన్ని అమలు చేసామన్నారు. దానివల్ల రూ. 1,067 కోట్లు నెల్లూరు మున్సిపాలిటీలో రెవెన్యూ ఖర్చు పోగా రూ.40 కోట్ల రూపాయలు మిగుల ఆదాయం అప్పట్లోనే తీసుకురాగలిగామన్నారు. దీన్ని క్యాపిటల్ ఇన్వెస్ట్ మెంట్ గా ఖర్చుపెట్టే వెసులుబాటు నెల్లూరు మున్సిపాలిటీకి లభించిందన్నారు. 2014-19 సంవత్సరాల్లో మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రిగా నేనే పని చేశానని ఆ సమయంలో రూపాయి కూడా మున్సిపాలిటీల్లో పన్నులు పెంచలేదన్నారు.. లీకేజీలను అరికట్టి ఆదాయం పెంచామన్నారు, దానివల్ల 700 కోట్ల రూపాయల ఆదాయం మున్సిపాలిటీకి లభించిందన్నారు.. నెల్లూరు మున్సిపాలిటీలో అప్పటిలో రూ. 1,500 కోట్ల వరకు ఎస్సీ ఎస్టీ నిధులు అందుబాటులో ఉన్నాయన్నారు.. నేను ఇప్పటికి కూడా నెల్లూరు మున్సిపల్ పన్నుల ఆదాయం ఎంత పెరిగింది, ఎంత వసూలు చేసారు అనేది కూడా సమీక్షిస్తానన్నారు. 50% స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా, మున్సిపల్ శాఖ ద్వారా 50% యంత్రాల కొనుగోలు చేస్తామన్నారు. రాబోయే కాలంలో మెకనైజేషన్ కి వెళ్లాల్సి ఉంటుందన్నారు. నేను విదేశాల్లో తిరిగినప్పుడు ముఖ్యంగా ఈ మధ్య బెంగళూరు వెళ్ళినప్పుడు కూడా వాళ్లు సాలిడ్, లిక్విడ్ వేస్ట్, రోడ్స్, వాటర్, లైట్స్ ఏ విధంగా ఆపరేట్ చేస్తున్నారో పరిశీలిస్తానన్నారు. అక్కడ ఉన్న బెస్ట్ ప్రాక్టీసెస్ ను మన దగ్గర అమలు చేస్తామన్నారు. 85 లక్షల టన్నుల వ్యర్థాలను అక్టోబర్ 2 లోపు తొలగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు.. మున్సిపల్ కమిషనర్లు అందుకు తగ్గట్లు తమ కార్యాచరణ రూపొందించుకొని పనిచేయాలన్నారు.. అమృత్, ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ బ్యాంకు పనులకు సంబంధించి టెండర్లను త్వరలోనే పిలుస్తామన్నారు.. వర్క్ షాపులో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్, మెప్మా ఎండీ తేజ్ భరత్, టిడ్కో ఎండీ సునీల్ కుమార్ రెడ్డి, గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎండీ ఎంకేవీ శ్రీనివాసులు, పట్టణ ప్రణాళికా విభాగం డైరెక్టర్ విద్యుల్లత, పబ్లిక్ హెల్త్ ఈఎన్ సీ మరియన్న, మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్లు, తదితరలు ఈ వర్క్ షాపులో పాల్గొన్నారు.

## ఈత ఒక సాధన" అని తెలియజేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాఠ్యాంశంగా చేర్చాలి

**మేడ్చల్ జిల్లా ఆర్.డి.ఓ కు వినతి పత్రం అందచేసిన సామాజిక కార్యకర్త ,పర్యావరణ ప్రేమికుడు రవీందర్ ముదిరాజ్...**



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 10 (వార్తాప్రభ)** : ఈత ఒక సాధన తెలియక ఈ వేసవి సెలవుల్లో వందలాది మంది విద్యార్థులు బావుల్లో చెరువుల్లో కాలువల్లో గుంతల్లో పడి చనిపోతున్నారని సామాజిక కార్యకర్త పర్యావరణ ప్రేమికుడు రవీందర్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈత ను పాఠ్యాంశంలలో చేర్చి విద్యార్థులకు కూడ నేర్పించినట్లైతే సైన్స్ అలాగే సోషల్ లో రెండు మార్కులు ఇచ్చే విధంగా ప్రభుత్వ జి.ఓ వచ్చే విదంగా ప్రయత్నించాలని ఆర్డీవోను కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వచ్చే వేసవికాలం సెలవుల్లో ఎంతోమంది విద్యార్థులు గ్రామాలకు వెళ్లి చనిపోయే ప్రమాదం ఉందని కావున రాష్ట్ర ప్రభుత్వానికి తెలియపరిచి ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 700 మంది విద్యార్థులు చనిపోయినట్లుగా రికార్డు చెబుతున్నాయని, ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలంటే ఈత తప్పని సరి అని ఆదేశాలు జారీ చేస్తే ప్రతి ఒక్కరూ ఈత నేర్చుకొంటారని ఆశిస్తున్నామని ఆర్.డి.ఓ కు తెలియజేశారు. దీనికి ఆర్ డి ఓ సానుకూలంగా స్పందిస్తూ తాను విషయాన్ని డివో దృష్టికి తీసుకెళ్లి ఇది మంచి కార్యక్రమం అని దీన్ని ప్రభుత్వం ఛ సిఫార్సు చేయిస్తామని హామీ ఇచ్చారు.

## మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన...

**మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,**





**జవహర్ నగర్, ఏప్రిల్, 10:(వార్తా ప్రభ)** మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మలిపేద్ది చంద్రకళ సుదీర్ రెడ్డి దంపతుల 50వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన జవహర్ నగర్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, కార్పొరేటర్లు, పల్లపు రవి, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కుతాడి సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు....

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెళ్లే దారికి సిసి రోడ్ నిర్మాణం చేపట్టాలి

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం**



**తొర్రూర్ ఏప్రిల్ 10(వార్తా ప్రభ)**మండల కేంద్రంలోని ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లే దారిలో సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా నాయకులు ఎండి అమీర్ తొర్రూర్ మండల అధ్యక్షుడు కళ్యాణి ఆకాష్ డిమాండ్ చేశారు. గురువారం ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ కు వినతిపత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లే విద్యార్థులు సిసి రోడ్ల లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొత్తం చెత్త పేరుకుపోయి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. డిగ్రీ కళాశాలకు వెళ్లే దారిలో చెట్లు పెరిగి బురదమయంగా మారడంతో విద్యార్థులు అనేక అవస్థలకు గురవుతున్నారని తెలిపారు. ఈ అంశంపై అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లే దారిలో సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల ఉపాధ్యక్షుడు మహేష్ మండల నాయకులు ప్రవీణ్ యాకన్న వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల పాటు దిశ భారత్ వలంటీర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్

**విజయవాడ పశ్చిమఏప్రిల్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల (అటానమస్)లో కళాశాలసెమీనార్ హాల్లో రెండు రోజుల దిశ భారత్ స్వచంధ సేవకుల ట్రైనింగ్ను పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజ్ మరియుకె.బీ.యన్ కళాలలవారు సంయుక్తంగా నిర్వహించారు.దిశ భారత్ అనే ఒక స్వచ్ఛంద సేవా సంస్థ 2005లో బెంగళూరులో రిజిస్టర్ అయి విద్యార్థులకు యొక్క పర్సనాలిటీ డెవలప్మెంట్ అనే ప్రోగ్రామ్ని, అలాగే ఉపాధ్యాయులకి వారికి అవసరమైన స్కిల్స్ లేదా నైపుణ్యాలు నేర్పించడానికి వారు ప్రయత్నం చేస్తున్నారు. ఇందులోభాగంగా ఇప్పటివరకు ఐదు లక్షల మంది పైగా పిల్లల్ని ట్రైన్ చేయడం జరిగింది. అలాగే సుమారుగా వాళ్ళు 5000 మంది పేరెంట్స్ ని,10,000 మంది ఉపాధ్యాయులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానిక ముఖ్య నిర్వహణ అధికారి తాళ్ళూరి శేఖర్ దిని గురించి మాట్లాడుతూ ఇలాంటి ప్రోగ్రామ్ని మనం అన్నిచోట్ల నిర్వహించాలని ఉద్దేశంతో తెలంగాణలో 2022లో దీని యొక్క చాప్టర్ ఓపెన్ చేయడం జరిగింది.

# అసెంబ్లీ పరిధిలోని ప్రతి "కూడలి'ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం

**ఎమ్మెల్యే అరికపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 10 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గచ్చిబౌలి జంక్షన్,నల్లగండ్ల తెల్లాపూర్ చౌరస్తా జంక్షన్ ల వద్ద చేపట్టిన సుందరికరించి,విద్యుత్తు వెలుగులతో అభివృద్ధి చేసిన కూడలిలను కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,గంగాధర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రతి కూడలి ని సుందర శోభిత వనం గా తీర్చిదిద్దుతామని.అభివృద్ధి చేసిన జంక్షన్ల ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అన్ని హంగుల తో,సకల సౌకర్యాలతో కూడలి ని అభివృద్ధి చేయడం జరిగినది.ప్రజలు,వాహనదారులను, చూపరులను ఆకట్టుకునేలా అద్భుతంగా కూడలిలను తీర్చిద్దిద్దడం జరిగినది,చక్కటి స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన పచ్చదనంతో కూడిన కూడలిలను ఏర్పాట్లు చేయడం జరిగినది,పిల్లలు,వృద్ధులు ,ప్రజలు కాసేపు సేద తిరడానికి అనువుగా.కూర్చోడానికి వీలుగా బల్లలు ఏర్పాటు చేయడం జరిగినది అని,నియోజకవర్గంలో ప్రతి కూడలి ని సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,మహిళలు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 13 బి.పి.మండల్ అవార్డ్స్ ఫంక్షన్

**మాజీ పార్లమెంట్ సభ్యులు అంజన్ కుమార్ ను ఆహ్వానించిన బీసీ నేత "భేరి"**



**హైదరాబాద్ ఏప్రిల్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)** బీసీల ఆరాధ్య దైవం బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జ్ఞాపకార్థం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో అవార్డుల ఫంక్షన్ కు అతిథులుగా రాజ్యసభ సభ్యులు మందాడి అనిల్ కుమార్ యాదవ్ మరియు మాజీ ఎంపీ మందాడి అంజన్ కుమార్ యాదవ్ లను తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ ఆహ్వానించారు. బీసీల కొరకు అహర్నిశలు పాటుపడి, బీహార్ ముఖ్యమంత్రిగా ఎన్నో సేవలు చేసిన బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జ్ఞాపకార్థం తేదీ 13 ఏప్రిల్ 2025 న ఆదివారం ఉదయం 9 గంటలకు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో అవార్డుల ఫంక్షన్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందనీ భేరి తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీస్ పెద్దలను ముఖ్య నాయకులను చాలా వరకు ఆహ్వానించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మాజీ ఎంపీ మందాడి అంజన్ కుమార్ యాదవ్ మరియు రాజ్యసభ సభ్యులు మందాడి అనిల్ కుమార్ యాదవ్ ని గౌరవప్రదంగా ఆహ్వానించడం జరిగిందన్నారు.మొట్టమొదటిసారి మండల్ అవార్డ్స్ ఫంక్షన్ హైదరాబాద్ నడిబొడ్డున తెలంగాణ రాష్ట్రంలో బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం ముఖ్యమైన విశేషం. ఈ అవార్డు ఫంక్షన్స్ కు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు పెద్దలు కార్యకర్తలు అందరి పాల్గొని విజయవంతం చేయాలని "భేరి" కోరడం జరిగింది. పార్లమెంట్ సభ్యులు అంజన్ ను తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు జేఏసీ చైర్మన్ బేరి తో పాటు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, మధు యాదవ్, వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడు కుమార్ యాదవ్, యువజన సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, హరికృష్ణ తదితరులు పాల్గొని పెద్దలను ఆహ్వానించడం జరిగింది.

# భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శం

● **టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,**





**జవహర్ నగర్, ఏప్రిల్, 10:(వార్తా ప్రభ)** ఏఐసీసీ పీసీసీ పిలుపు మేరకు మేడ్చల్ నియోజకవర్గం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో జై బాబు,జై భీమ్, జై సంవిదాన్ రాజ్యాంగ రక్షణ పాదయాత్ర నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ తోటకూర వజ్రెష్ యాదవ్ తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ ఎం ఏ.ఫహీం ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగమని అలాంటి రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన అందరి హక్కు బాధ్యత అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సదానంద్, శంకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు ,మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేతా,దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పా రామ రావు, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి...

**ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య డిమాండ్**





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ మహిళ సమాఖ్య విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని గురువారం ఉదయం పైపుల్ రోడ్ సెంటర్లో వినూత్నంగా పాత కాలంలో కట్టెల పొయ్యిపై ఆహారం చేసుకొని తిని వారో ఆ పద్ధతిలో వినూత్నం గారాష్ట్ర ప్రభుత్వానికి కళ్ళు తెరిపించే విధంగా ఆహారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య విజయవాడ నగర అధ్యక్ష కార్యదర్శులు ఓర్సు భారతి , పంచదార్ల దుర్గంబ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక రకాలుగా వాగ్దానాలు చేశారు . మరి ముఖ్యంగా మేము అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ లో దీపం పథకం కింద ప్రతి ఇంటికి ఒక సంవత్సరానికి మూడు సిలిండర్లు ఇస్తామని వాగ్దానం చేసినటువంటి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే సిలిండర్ పై 50 రూపాయలు పెంచి సామాన్య ప్రజలకు సౌకర్యాలను దూరం చేసే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. పేదల పక్షాన ఉంటాము మరి ముఖ్యంగా వారికి కావాల్సినటువంటి సదుపాయాలతో పాటు మేము ఇచ్చేటువంటి సూపర్ సిక్స్ లో హామీలను వెంటనే అమలు చేస్తామని అన్నారు కానీ మాటలకే పరిమితం అవుతున్నాయి కానీ అమలు పరచడంలో శూన్యం మరి ముఖ్యంగా ప్రచార లో ఉన్న ఆర్భాటం ప్రజలకు అందుబాటులోకి దూరమవుతున్న పథకాలు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కే వి. భాస్కరరావు, స్థానిక నాయకులు లింగాబత్తుల శివ కుమార్, కె.ఆదినారాయణ,సి హెచ్ గురవయ్య,కార్తీక్,, నగర మహిళా సమాఖ్య నాయకులు నిలాపు భాగ్యలక్ష్మి, ఎస్ కే నాగూర్, బి,మల్లేశ్వరి, కే వి నిర్మల, కన్నమ్మ , భాను, రాణి, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇంతేరు గ్రామ సర్పంచ్ వైఖరిపై గ్రామస్తుల ఆగ్రహం...



**కృత్తివెన్ను ఏప్రిల్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)** గ్రామంలోని పంచాయితీ గృహ సముదాయాల నిర్మాణానికి అవసరమైన ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్న గ్రామస్తులను అడ్డుకున్న సర్పంచ్ ప్రవర్తనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. "నా అనుమతి లేకుండా గ్రామంలో ఏ పని చేయకూడదు. ఏ అవసరమైనా నన్నే సంప్రదించాలి" అంటూ గ్రామ సర్పంచ్ స్థానిక గ్రామస్తుల ఎదుటే హెచ్చరికలు జారీ చేశారు.ఇసుకను తరలించడాన్ని సర్పంచ్ అడ్డుకోవడంతో గ్రామస్తులు మండిపడ్డారు. కృత్తివెన్నులో యాధృచ్ఛికంగా మైనింగ్ జరుగుతుంటే అభ్యంతరం చెప్పని అధికారులు, సర్పంచ్లుఇంటి నిర్మాణాల కోసం మేము ఉపయోగించాల్సిన ఇసుకను మాత్రం అడ్డుకోవడం అన్యాయం కాదా అంటూ వారు ప్రశ్నించారు.ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఇసుక అవసరాలకు సంబంధించి ఒక పారదర్శక విధానం అవసరమన్న డిమాండు పెరుగుతోంది. అధికారులపై గ్రామస్తులు సీరియస్ అవుతుండటంతో, తదుపరి చర్యలపై స్థానిక అధికారులు స్పందించాల్సిన అవసరం నెలకొంది.

## పోషన్ పక్వాడ వక్షోత్సవాలు



**కంకిపాడు ఏప్రిల్ 10(వార్తా ప్రభ, ప్రతినిధి)**మండలంలోని కోలవెన్ను గ్రామ శివారు ప్రాంతమైన అంగన్వాడి సెంటర్ నందు కేంద్ర ప్రభుత్వం శిశు సంక్షేమ మహిళా మంత్రి ఇచ్చిన పిలుపు మేరకు పోషన్ పక్వాడ వక్షోత్సవాల కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంచర్ల చిన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ అన్నామని పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలింతలకు 1000 రోజుల సంరక్షణ, గర్భిణి స్త్రీలు శిశువు జన్మించి రెండు సంవత్సరాల పూర్తయ్యేంతవరకు తీసుకోవలసిన సమతుల్య ఆహారం గురించి, చిరుధాన్యాలు, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు గురించి వివరించారు.

## క్షేత్ర స్థాయిలో బీజేపీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలి

**- బీజేపీ సంఘటన మంత్రి మధుకర్ జీ**





**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి):** క్షేత్ర స్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలని ఆ పార్టీ సంఘటన మంత్రి మధుకర్ జీ అన్నారు. భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామీణ మండలం కేతనకొండ గ్రామంలో గురువారం గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన బీజేపీ సిద్ధాంతాలు, వికసిత్ భారత్, కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. అనంతరం మొక్కలు నాటారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన కేతనకొండ దళితవాడ లబ్ధిదారుల గృహాలకు వెళ్లి పథకాలపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా లబ్ధి పొందిన మహిళకు, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా లబ్ధి పొందిన మహిళలకు సన్మానం చేసి మిఠాయిలు తినిపించారు. అనంతరం బూత్ అధ్యక్షుల గృహాలను సందర్శించారు. గ్రామ సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో బీజేపీ ఇబ్రహీంపట్నం గ్రామీణ మండల అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి రాము దంపతులు, కొండపల్లి పట్టణ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కృష్ణమోహన్, జి.కొండూరు అధ్యక్షుడు మల్లేశ్వరరావు, గొల్లపూడి అధ్యక్షుడు కుమార్, యుగంధర్, మండల పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) చిత్తూరు జిల్లాలోని పూతలపట్టు నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలోని స్వామి వారిని గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తన సతీమణి కేశినేని జానకీ లక్ష్మీ, కుమారుడు వెంకట్ తో కలిసి శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం కల్పించారు. అనంతరం ఆస్థాన మండపం నందు స్వామి వారి శేష వస్త్రము, తీర్థ ప్రసాదాలు, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. వేద పండితులు, వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించారు. దేశంలోనే విఘ్నేశ్వరుడి ఆలయాలలో ఎంతో ప్రసిద్ధమైన, వెయ్యేళ్ల చరిత్ర వున్న కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివారిని కుటుంబసమేతంగా దర్శించుకోవటం ఎంతో ఆనందంగా వుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు బాగుండాలని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రార్థించినట్లు తెలిపారు.

## తేలప్రోలు లో 7వ పౌష్టికాహార పక్షోత్సవములు



**గన్నవరం, ఏప్రిల్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)**ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంలో పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 8 వ తేదీ నుండి 22వ తేదీ వరకు పోషణ్ పక్వాడ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్నాయి. దీనిలో భాగంగా తేలప్రోలు గ్రామ సచివాలయంలో, గర్భిణీలకు బాలింతలకు తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. మొదటి 1000 రోజుల గర్భస్థ దశ నుండి 2 సంవత్సరాల వరకు సంరక్షణపై శ్రద్ధ వహించుట లబ్ధిదారులు స్వయంగా తమంతట తామే పోషణ్ ట్రాకర్లలో నమోదు చేసుకునే విధానం పట్ల ప్రచారం చేయుట కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమం అమలు చేయడం ద్వారా పిల్లలతో పోషకాహార లోపం నివారించటం, పిల్లలలో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవన శైలి అలవాటు చేసుకునేలా చేయడం గురించి ఐసీడీఎస్ పెద్ద అవుటపల్లి సెక్టర్ సూపర్వైజర్ బి పద్మాదేవి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లాం దిబోరా, మాట్లాడుతూ పోషక ఆహారం గురించి గర్భిణులకు బాలింతలకు ,తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వింత శ్రీనివాస రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎన్ రాజేంద్ర వరప్రసాద్, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్లు సునీత,ప్రచేతన్, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామ పరిధిలోని గర్భిణీలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది.

# ఘనంగా దాట్ల పృథ్వీరాజ్ జన్మదిన వేడుకలు.



**కాకినాడ :ఏప్రిల్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)** నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు సోదరుడు పృథ్వీరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు ఫౌండేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ ముమ్మిడివరం ఫౌండేషన్ అధ్యక్షులు అంగాని శేషగిరి వర్మ,నగర ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు, కాకినాడ ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్య ప్రసాద్ దేవాలయాల్లో పూజలు అభిషేకాలు నిర్వహించి, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి చికెన్ బిర్యాని పేదలకు పంపిణీ చేశారు. బాటసారులకు కొబ్బరి బొండాలు పంపిణీ చేశారు. మండపాక సుబ్బు మాట్లాడుతూ దాట్ల పృథ్వీరాజ్ కి రాష్ట్ర కమిటీ తరఫున తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లి శ్రీధర్ ఫిరోజ్ ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పృథ్వీరాజ్ అభిమానులు సాయిరాం వర్మ ఫాలోవర్స్ పాల్గొన్నారు

# కౌండిన్య నగర్ రామాలయం దగ్గర భారీ అన్న సమారాధన



**అమలాపురం ఏప్రిల్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)**స్థానిక శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయ దగ్గర్లో గల కౌండిన్య నగర్ రామాలయంలో నవమి వేడుకలలో భాగంగా భక్తులు సహకారంతో భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుడుపూడి వెంకట శ్రీనివాస్,వాసంశెట్టి చినబాబు,కుడిపూడి త్రినాథ్,గుత్తుల సుబ్రహ్మణ్యం, కేశవదాసు రాంబాబు,వెత్స రాజా, తురగ చిన్ని, మట్టపర్తి మురళీకృష్ణ,దొమ్మేటి రాంబాబు, కుడుపూడి గోవిందరాజు, కుడుపూడి సుబ్రహ్మణ్యం, కుడుపూడి శ్రీనివాస్,గుత్తుల శ్రీనివాసరావు,మట్టపర్తి భవాని శంకర్,అప్పారి సూరిబాబు,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా హానిమన్ 270వ జయంతి



**కాకినాడ, ఏప్రిల్ 10 (వార్తాప్రభ ప్రతినిధి):** స్థానిక వెంకట నగర్లోని శ్రీగాయత్రి హోమియో క్లినిక్ లో హోమియో వైద్య పితామహుడుశామ్యూల్ హానిమన్ 270వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి, కాకినాడ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు డాక్టర్ సలాది సూర్య కిరణ్ మాట్లాడుతూ డాక్టర్ హానిమన్ శామ్యూల్ పరిశోధనలు,రచనలు నందర్భంలో కనిపెట్టిన ఈ వైద్యం చాలారోగులకు స్వాంతన కల్పించిందన్నారు. ప్రపంచ వైద్య విధానాల్లో రెండోస్థానం పొందిన ఈ వైద్యం ఇంకా అభివృద్ధి చెందాలన్నారు. డాక్టర్ రామ్మోహనరావు మాట్లాడుతూ వైద్యవిధానంలో హోమియో చాలా గొప్పదన్నారు. జూనియర్ డాక్టర్లు సీనియర్ల అనుభవాన్ని పుణికిపుచ్చుకుని ఈ వైద్యాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా సీనియర్ వైద్యుడు ఎన్.శ్రీనివాస రావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.ఆర్.శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



42 సంవత్సరాల మహోన్నత రాజకీయ జీవితాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవంతంగా పూర్తి చేసుకున్న రాజకీయ మేధావి,ఆత్మీయ నాయకులు యనమల రామకృష్ణుడు తో బి.సి.నాయకులు వెలుగు బాబ్జి యాదవ్. **వార్తా ప్రభ, తుని**




సీనియర్ న్యాయవాది చేకూరి శ్రీపతి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న బెజవాడ బాల్ కౌన్సిల్ గవర్నింగ్ బాడీ నాయకులు, బార్ కౌన్సిల్ నెంబర్ మెంబెర్ మరియు న్యాయవాదులు **వార్తప్రభ, విజయవాడ**

# జిల్లా సమగ్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం..

- ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కిట్స్ పంపిణీ
- మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి
  ...డాక్టర్ మెహతాబ్





**చేజర్ల ఏప్రిల్ 10 (వార్తాప్రభ)** మండలంలోని చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ మెహతా షేక్ ఆధ్వర్యంలో ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు ఎంఎండిపి కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. వైద్యాధికారి మాట్లాడుతూ ఫైలేరియా వ్యాధి క్యూలెక్స్ దోమ ద్వారా వ్యాపిస్తుందని ఈ వ్యాధి నివారణకు దోమలు కుట్టకుండా అలాగే దోమల పుట్టకుండా ప్రజలు చూసుకోవాలని ఆమె తెలిపారు. ఫైలేరియా వ్యాధిగ్రస్తులు ఎంఎండిపి కిట్లు ఉపయోగించి శరీరంలో వ్యాధి సోకిన ప్రాంతాలను శుభ్రం చేసుకుని జాగ్రత్త వహించాలన్నారు. ఈ వ్యాధి సోకినవారు సరి అయిన చికిత్స తీసుకుంటే వ్యాధి ఉధృతం కాకుండా తగ్గుతుందని ప్రతి మూడు నెలలకు 12 రోజులు చొప్పున ఒక సంవత్సరంలో నాలుగు పర్యాయములు చికిత్స తీసుకోవాలని తెలియజేసినారు. ఈ వ్యాధి నివారణకు ఇంటి పరిసరాలలో కాలువలలో మురికి నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని ఇంటి ముందు మురుగు కాలువలలో మడ్డి ఆయిల్ స్ప్రే చేయాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కే.చంద్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వం వారు అందజేసిన ఈ ఎంఎండిపి కిట్లను ఫైలేరియా వ్యాధిగ్రస్తులు ఉపయోగించుకొని వ్యాధి తీవ్రతను తగ్గించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఎస్ బి.నరసమ్మ సమత హెచ్చిబా ఫార్మసిస్ట్ ఏఎన్ఎం మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# జడ్. పి. ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ అమలులో జాప్యానికి కారణాలు తెలపండి

**విద్యాశాఖ డైరెక్టర్ కి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి**

**విజయవాడ, ఏప్రిల్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో దాదాపు లక్షా నలభై వేల ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ పాఠశాలలలో పనిచేస్తున్న ప్పటికీ గత 30 సంవత్సరాల నుండి సరైన సర్వీస్ నిబంధనలు రూపకల్పంలో తీవ్ర జాప్యం ఏర్పడటాన్ని మీ ముందుకు తీసుకొస్తూ ఈ జాప్యానికి గల కారణాలను సర్వీస్ నిబంధనల రూపకల్పనకు ప్రభుత్వం చేస్తున్న కృషిని తెలియజేయాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ ఈ రోజు విద్యా భవన్ లో పాఠశాల విద్య డైరెక్టర్ కి విజ్ఞప్తి చేసినట్లు నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాసరావు లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల మరియు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉమ్మడి సర్వీస్ నిబంధనలు కోసం 2017లో రాష్ట్రపతి ఆమోదంతో ఇచ్చిన సర్వీస్ నిబంధనలు చెల్లుబాటు అవుతాయో కావో తెలియజేయాలని ఒక వేళ చెల్లుబాటు కాకపోతే చెల్లి బాటు కాకపోవడానికి గల కారణాలు తెలియజేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల నియామకము, బదిలీలు పదోన్నతుల అధికారము ఎవరికి కలదో తెలియజేయాలని,పంచాయతీ రాజ్ ఉపాధ్యాయుల పోస్ట్ లను లోకల్ క్యాడర్ లో ఆర్గనైజ్ అవినవో కాలేదో తెలియజేయమని కోరామన్నారు. ఒక వేళ ఆర్గనైజ్ కాకపోతే ఆర్గనైజ్ కాకపోవడానికి గల అడ్డంకులను లిఖితపూర్వక సమాధానం తెలియజేయాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కేసాని ప్రభాకరరావు పాల్గొన్నారు.

# దైనందిన జీవితంలో ఉపకరణాలు ఎంతగానో ఉపయోగపడతాయి



**కాకినాడ ఏప్రిల్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రత్యేక అవసరాలు గల పిల్లలు తమ దైనందిన జీవితంలో ఎవరి మీద ఆధారపడకుండా తమ పనులు చేసుకునేందుకు ఉపకరణాలు ఎంతగానో సహాయపడతాయని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ పేర్కొన్నారు. కాకినాడ సాలి పేట మున్సిపల్ బాలికల పాఠశాలలో జిల్లా పాఠశాల విద్యాశాఖ-సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల గల విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టరు షాన్ మోహన్.. జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ జి.నాగమణి, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్, సమగ్ర శిక్ష పీఓ పీ.వేణుగోపాల్, విభిన్న ప్రతిభావంతులు వయో వృద్ధుల శాఖ ఇన్చార్జి ఏడీ, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు తదితరులతో కలిసి హాజరై,ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అలెన్కో సంస్థ ద్వారా సమకూర్చిన వీల్ చైర్స్, ట్రై సైకిల్, వినికిడి యంత్రాలు,టీఎల్ఎం కిట్లు ఇతర ఉపకరణాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మేనరిక వివాహాలను రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. జన్యుపరమైన, ప్రమాదాల కారణాలు మాత్రమే కాకుండా ఎక్కువ శాతం మేనరికం,దగ్గర దగ్గర బంధువులతో పెళ్లిళ్లు చేసుకోవడం ద్వారానే వివిధ రకాల లోపం కలిగిన చిన్నారులు జన్మిస్తున్నారని ఆయన తెలిపారు. కాన్పూర్ లో ఉన్న అలెన్ కో సంస్థ, సమగ్ర శిక్ష ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు,దివ్యాంగులకు అవసరమైన పరికరాలను ఉచితంగా అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టరు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు అనేక సందర్భాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి,సుమారుగా రూ.3 కోట్లు విలువైన పరికరాలను ఈ సంస్థ ద్వారా ఉచితంగా పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పరికరాల ద్వారా ప్రత్యేక అవసరాలు గల చిన్నారులు తమ దైనందిన జీవితంలో ఎవరి మీద ఆధారపడకుండా తమ పనులు చేసుకునేందుకు ఈ ఉపకరణాలు ఎంతగానో సహాయపడతాయని జిల్లా కలెక్టరు షాన్ మోహన్ తెలిపారు. జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ జి. నాగమణి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 272 మంది ప్రత్యేక అవసరాలుగల చిన్నారులకు 34 రకాల ఉపకరణాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రత్యేక అవసరాలగల విద్యార్థులను జిల్లాలో భవిత కేంద్రాల ద్వారా ఐఈఆర్టీలు,తల్లిదండ్రులు సమక్షంలో అవసరమైన విద్యాబోధనలు, ఫిజియోథెరపీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో అలెన్ కో ప్రతినిధి రాజబాబు, ఐఈ కో-ఆర్డినేటర్ చామంతి నాగేశ్వరరావు,విద్యా శాఖ అధికారులు బి.శివప్రసాద్, జి.పైడిరాజు,జీసీడీఓ పి.ఉమామహేశ్వరి, ఏఎస్వో కె.జోగి రెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 13న తిరుపతి జిల్లా టెన్నికాయిట్ నూతన కార్యవర్గం ఏర్పాటుకు ఎన్నికలు

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎన్.వి.సత్యనారాయణ



**తిరుపతి :ఏప్రిల్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ టెన్నికాయిట్ అసోసియేషన్ ద్వారా తిరుపతిలో నూతన జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఏర్పాటు చేయుటకు గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఎన్.వి.సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఎన్.వి.సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ విభజన తర్వాత నూతనంగా ఏర్పడిన తిరుపతి జిల్లాలో టెన్నికాయిట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నుకోవడం కోసం రాష్ట్రం తరపున "ఈనెల 13వ తేదీన మధ్యాహ్నం 2 గం. స్థానిక కలశం బిల్డింగ్ దగ్గర ఉన్న అను ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్" నందు ఎన్నికల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల టెన్నికాయిట్ మండల సంఘాలు, క్లబ్బులకు సంబంధించి ముందుగా తమ పేర్లను 93944 25459 నెంబర్ కు కాల్ చేసి నమోదు చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఎవరైతే తమ పేర్లను ముందుగా నమోదు చేసుకుంటారు వారితో తిరుపతి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఈ నెల13వ తేదీన ఎన్నికల ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

# లయన్స్ ప్రగతి క్లబ్ ఆధ్వర్యంలో వడదెబ్బ నివారణ మందులు పంపిణీ



**గుడివాడ :ఏప్రిల్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)** హోమియో పితామహులు హానిమన్ 270వ జయంతిని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ప్రగతి ఆధ్వర్యాన డా॥ గురురాజు ప్రభుత్వ హోమియోపతి ఆసుపత్రి సహకారంతో నందమూరి తారకరామారావు క్రీడా ప్రాంగణం వద్ద గురువారం హోమియోమందులు పంపిణీ చేయడం జరిగింది. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా॥ టివిఆర్ఎస్ఎన్ జగదీశ్వరరావు వడదెబ్బ నివారణ మందులను ఏవిధంగా వినియోగించుకోవాలో.. తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రగతి నేతలు మహంకాళి వీరశేఖర్, ఎ.నవీన్, వై. విజయభాస్కర్, అట్లూరి రాజా, కేశవరావు, పట్టణ ప్రముఖులు గోకరకొండ బలరాం, హోమియో వైద్యులు డా॥ బి.శ్రీనివాస్, డా॥ ఎస్.జ్యోతి, హోమియో ఇంటర్నీలు తదితరులు పాల్గొన్నారు.

# జయలక్ష్మి సొసైటీలో పూర్తయిన కంప్యూటరీకరణ



**పెదన ఏప్రిల్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)**పెదనజయలక్ష్మి పిఎసిఎస్ నందు కంప్యూటరీ కరణ పూర్తి అయింది. ఈ నేపథ్యంలో జిల్లాసహకార శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి గురువారం పర్యవేక్షించినారు. జయలక్ష్మి సొసైటీ నందు సంఘ రైతులు కార్యకలాపములను వినియోగించుకోవలసినదిగా రైతులకు డి సి ఓ విజ్ఞప్తి చేసారు. సి ఇ ఓ ఎమ్ రవికుమార్ ను అడిగి రైతులకు అందుతున్న సేవలు గురించి తెలుసుకున్నారు.

# అసత్య ఆరోపణలు చేస్తున్న మహిళపై చట్ట ప్రకార చర్యలకు ఫిర్యాదు

**విస్సన్నపేట మిల్క్ సొసైటీ అధ్యక్షురాలు నెక్కలపు వాణిశ్రీ**





**విస్సన్నపేట ఏప్రిల్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)**కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మరియు సిబ్బందిపై కుట్రపూరితంగా కొడాలి ప్రమీల అనే మహిళ పేరుపై సోషల్ మీడియాలో రిలీజ్ అయిన వీడియో ఆరోపణలను చేసిన ఆమెపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసినట్లు సంఘ అధ్యక్షురాలు నెక్కలపు వాణిశ్రీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మద్ది రెడ్డి వనజ, రాయల లక్ష్మి, రేగళ్ల వెంకటరెడ్డి, పామర్తి లక్ష్మీనారాయణ, చల్లపల్లి పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గురుకులాల్లో ప్రవేశానికి 13 న పరీక్ష


**జి.కొండూరు: ఏప్రిల్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)**కృష్ణా మరియు ఎన్టీఆర్ జిల్లాల్లోని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో (డా.బి. ఆర్. అంబేద్కర్ గురుకులాలు) 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 13 వ తేదీ అనగా ఆదివారం నిర్వహించడం జరుగుతుందని మండలంలోని కుంటముక్కల అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కనపర్తి విజయలక్ష్మి గురువారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు 5వ తరగతి విద్యార్థులకు అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలియజే శారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్ టికెట్స్ ను ఈ దిగువ ఇవ్వబడిన వెబ్ సైట్ (https://apbragcet.apcfss.in/) నుంచి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. పరీక్ష కు హాజరయ్యే అభ్యర్థులు ఏదైనా ఒక గుర్తింపు కార్డు (ఉదా:ఆధార్ కార్డు) తో పరిక్షకు హాజరు కావాలని కోరారు.

# పోటి పరీక్షల పుస్తకాలు బహుకరణ



**విజయవాడ, ఏప్రిల్ 10 (వార్తాప్రభ ప్రతినిధి):** స్థానిక బందర్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ నందు గల ఠాగూర్ స్మారక గ్రంథాలయం నకి సాయి సేవా సమితి సభ్యులు గూడూరు నారాయణ రావు, మహాలక్ష్మి దంపతులు వారి పెళ్లి రోజు సందర్భంగా పోటీ పరీక్షల పుస్తకాలను బహూకరించారు .విద్యార్థులకు 3000 రూపాయల విలువ చేసే పోటీ పరీక్షలు కావలసిన డీఎస్సీ, పుస్తకాలను రీజనింగ్, అర్థమెటిక్, ఇంగ్లీష్ , జనరల్ స్టడీస్ , మొదలగు పుస్తకాలను ఉచితంగా గ్రంథాలయనికి బహుకరించారు. దాతలు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ కూడా తమ తమ పుట్టిన రోజులు, పెళ్లి రోజుకు ప్రత్యేక రోజులను ఇటువంటి సామాజిక కార్యక్రమాలకి, గ్రంథాలయాల్లో పుస్తకాలు బహుకరించుట కొరకు వినియోగిస్తే బాగుంటుందని తమ అభిప్రాయం తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథ పాలకులు కె.రమాదేవి మరియు కె.నాగరాజు లు దుశ్శాలువతో దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠకులు, సాయి సేవా సమితి సభ్యులు నాదెండ్ల ఉమాదేవి గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టి జె పి యస్ కళాశాల విద్యార్థికి బెస్ట్ యన్ సి సి క్యాడెట్ పురస్కారం



**గుంటూరు, ఏప్రిల్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)**స్థానిక టి జె పి యస్ కళాశాల ( 25 వ ఆంధ్ర బెటాలియన్) యన్ సి సి క్యాడెట్ గుంటుపల్లి వేంకట దినేష్ కు ఉత్తమ యన్ సి సి పురస్కారం వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కె శాస్త్రి పేర్కొన్నారు. కార్యక్రమం లో వీరు మాట్లాడుతూ గుంటూరు గ్రూపు (గుంటూరు, నెల్లూరు, ప్రకాశం ) జిల్లా ల పరిధిలో వ్రాత పరీక్ష, కవాతు, ఫైరింగ్, మౌఖిక పరీక్షలో మొదటి స్థానం సంపాదించిన సందర్భంగా గ్రూపు కమాండర్ కల్నల్ యస్ యమ్ చంద్ర శేఖర్ ఉత్తమ యన్ సి సి కాడెట్ పురస్కారం మరియు 4500 రూపాయలు నగదు బహుమతి ఇచ్చినట్లు చెప్పారు. పురస్కారం పొందిన దినేష్ ను కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యాంసుందర్, సెక్రటరీ కె వి బ్రహ్మం, పి జి ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి, కళాశాల యన్ సి సి అధికారి మేజర్ పి కుమార్ రాజా గారు ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు అభినందించారు

## విజయవాడ నగరంలో పన్ను చెల్లింపులకు మరో అద్భుతమైన అవకాశం

- 50% వడ్డీ మాఫీకి గడువు పెంచిన ప్రభుత్వం
- విజయవాడ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ జి సృజన

**విజయవాడ పశ్చిమఏప్రిల్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్ను చెల్లింపులపై 50 % వడ్డీ మాఫీ కి ప్రభుత్వం గడువు పెంచిందని ఏప్రిల్ 30, 2025 వరకు 50 శాతం వడ్డీ మాఫీతో ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్ను చెల్లించేందుకు ప్రభుత్వం మరో అద్భుతమైన అవకాశం కల్పించిందని విజయవాడ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ జి సృజన అన్నారు.పన్ను బకాయల వడ్డీ పై 50% రాయితీ పొందేందుకు ఏప్రిల్ 30, 2025 చివరి తేదీ అని గురువారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో డిప్యూటీ కమిషన్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 13 క్యాష్ కౌంటర్లు అన్నియును ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటాయని, నగర పరిధిలోని 286 సచివాలయాల్లోనూ, ప్రతి సచివాలయంలో పన్ను చెల్లింపులకు సచివాలయం సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇంటి పన్ను ఖాళీ స్థలాల పన్ను బకాయిలు ఉన్నవాళ్లందరూ వడ్డీ పై 50% రాయితీని పొందవచ్చు అని తెలిపారు. వడ్డీ పై 50 శాతం రాయితీ మాత్రమే కాకుండా 2025-2026 సంవత్సరమునకు ముందస్తు పన్ను చెల్లింపులపై ఐదు శాతం రాయితీ కూడా ఉందని, ప్రజలు ప్రభుత్వం వారు కల్పించిన ఈ సదవకాశాన్ని వినియోగించుకొని సత్వరమే పన్ను చెల్లింపులు చేసి నగరాభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు.

## ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన మామిడి రైతులకు ఊరట

### ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలుపుతున్న రైతులు,



**రెడ్డిగూడెం ఏప్రిల్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)**ఇటీవల గాలి దుమ్ములతో నెలకొన్న ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఎన్టీఆర్ జిల్లాలో మామిడిపంట తీవ్రంగా నష్టపోయింది. చెట్లపై నుంచి మామిడికాయలు భారీగా నేలరాలడంతో రైతులు ఆర్థికంగా చితికిపోయారు.ఈ పరిస్థితిని దగ్గర నుంచి పరిశీలించిన కూటమి నేతలు రైతుల పక్షాన నిలిచి, వారి బాధలను ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే కి తెలియజేశారు. ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ మరియు హార్టికల్చర్ శాఖ అధికారులు స్పందించి, నష్టపరిహారం కల్పించేందుకు చర్యలు ప్రారంభించారు.ఈ సందర్భంగా మామిడి రైతులు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షంతో స్వాగతించారు. తక్షణంగా స్పందించిన ఎమ్మెల్యే కి రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "ఇలాంటి సమయంలో మన కోసం నిలిచే నాయకుడు ఉన్నందుకు గర్వంగా ఉంది" అంటూ పలువురు రైతులు భావోద్వేగంగా స్పందించారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, పైడమర్ల కిరణ్ కుమార్ రెడ్డి,రామినేని వీరాస్వామి నాయుడు,ఉయ్యూరు సుబ్బారెడ్డి, అయ్యంకి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిరాడంబరంగా ఇవో కందుల పుట్టినరోజు వేడుకలు



**గుడివాడ :ఏప్రిల్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)** నిగర్వి, స్నేహశీలి స్థానిక జగన్నాధపురంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం, బంటుమిల్లి రోడ్లోని భీమేశ్వర స్వామి ఆలయం గౌరిశంకరపురంలోని గౌరీ శంకరస్వామివారి ఆలయం మరియు పలు ఆలయాల కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు పుట్టినరోజు వేడుకలను గురువారం నిరాడంబరంగా జరుపుకున్నారు. వేణుగోపాలరావు పుట్టినరోజును తెలుసుకున్న ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, ఆయా దేవాలయాల సిబ్బంది భీమేశ్వరాలయంలో ఉన్న గోపాలరావును కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ సర్వేశ్వరుని కరుణాకటాక్ష వీక్షణాలతో ముక్కోటి దేవతల ఆశీస్సులతో విధి నిర్వహణ పట్ల బాధ్యతతో మెలుగుతూ తాను బాధ్యతలు చేపట్టిన ఆలయాల అభివృద్ధికి నిర్విరా మంగా సేవలు అందిస్తామన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు. తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## 51 వ,డివిజనులోఅభివృద్ధి పనులకు శంకుస్థాపన



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 10 :(వార్తా ప్రభ ప్ర తినిధి )** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని51 డివిజన్ పితాని అప్పలస్వామి వీధి కొండ ప్రాంతంలో డ్రెయిన్లు , మెట్లు, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి సహకారంతో పశ్చిమంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయన్నారు.ఎన్డీఏ కూటమి హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు.తమ డివిజన్ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి కి ధన్యవాదాలు తెలియజేస్తూ వారి సహకారంతో 51 వ డివిజన్ ను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ తెలిపారు.కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు వి.ఎం.సి ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఏప్రిల్ 27న వరంగల్ లో బి.ఆర్.ఎస్. రజోత్సవం

- భారీగా విజయవంతం చేద్దాం
- శేరిలింగంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయ కలయిక లో నేతల పిలుపు






**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 10 (వార్తాప్రభ)**:బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఈ నెల 27న వరంగల్ లో పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయడమే లక్ష్యంగా,అందుకు సన్నాహకంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయ కలయిక సమావేశం శేరిలింగంపల్లి సీనియర్ సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా,మరియు వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి రంగా రావు ఆధ్వర్యంలో మియాపూర్ లోని అతిధి ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉద్యమకారులు నాయకులు ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సాయిబాబా మరియు రోజాదేవి మాట్లాడుతూ ఏప్రిల్ 27 న జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రాజతోత్సవ సభను ప్రతి డివిజన్ నుండి ముఖ్య నాయకులు,ప్రతి కార్యకర్త సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మారబోయిన రవి యాదవ్,పురుషోత్తం యాదవ్, మిద్దేల మల్లా రెడ్డి,హరీష్ రావు, రవీందర్ యాదవ్,బాబు మోహన్ మల్లేష్,తిరుమల్లేష్,శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్,రామకృష్ణ,శేఖర్ గౌడ్,బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రోజా,శ్రీనివాస్,బాబూమియా, జమీర్ సలీం,భద్రయ్య,సతీష్ రావు,అలాఉద్దీన్ పటేల్, రాములు,పెద్ద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం శేరిలింగంపల్లి సీనియర్ సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా,మరియు వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి రంగా రావు ఆధ్వర్యంలో మియాపూర్ లోని అతిధి ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉద్యమకారులు నాయకులు ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సాయిబాబా మరియు రోజాదేవి మాట్లాడుతూ ఏప్రిల్ 27 న జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రాజతోత్సవ సభను ప్రతి డివిజన్ నుండి ముఖ్య నాయకులు,ప్రతి కార్యకర్త సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మారబోయిన రవి యాదవ్,పురుషోత్తం యాదవ్, మిద్దేల మల్లా రెడ్డి,హరీష్ రావు, రవీందర్ యాదవ్,బాబు మోహన్ మల్లేష్,తిరుమల్లేష్,శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్,రామకృష్ణ,శేఖర్ గౌడ్,బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రోజా,శ్రీనివాస్,బాబూమియా, జమీర్ సలీం,భద్రయ్య,సతీష్ రావు,అలాఉద్దీన్ పటేల్, రాములు,పెద్ద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభం కానున్న శ్రీ షిర్డీ సాయిబాబా పాలరాతి శిలా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

### - 13న విగ్రహ ప్రతిష్ట మరియు భారీ అన్న సమారాధన





**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి బీ కాలనీ ఎన్టీఆర్ సెంటర్ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో పాలరాతి శిలా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు ఈ నెల 11 నుంచి 13 వరకు నిర్వహించనున్నారు. గతంలో మెయిన్ రోడ్డు పక్కన ఉన్న చిన్న సాయిబాబా గుడిని రోడ్డు విస్తరణ సమయంలో అక్కడి నుంచి బీ కాలనీకి తరలించేందుకు అప్పటి పంచాయతీ పాలకవర్గం తీర్మానించింది. బీ కాలనీ ఈఎస్ఐ హాస్పిటల్ పక్కన సాయిబాబా ఆలయానికి కేటాయించిన స్థలంలో నిర్మాణానికి అనేక అవాంతరాలు ఎదురయ్యాయి. పట్టణ ప్రముఖులు, పెద్దల సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేశారు. వైదిక కార్యక్రమాల్లో భాగంగా 11న సాయంత్రం 6 గంటల నుంచి వివిధ రకాల పూజలు, తీర్థ ప్రసాద వినియోగం ఉంటాయి. 12న ఉదయం నుంచి పూజలు, హోమాలు, సాయంత్రం 4 గంటలకు ప్రభూతబలి, గ్రామోత్సవం, 6 గంటలకు కళావాహన ఆరాధన ఆగ్న్యారాధనలు, ఉత్తర హోమములు, ప్రధాన హోమం మహా శాంతి నిర్వహించనున్నారు. 13న ఉదయం వివిధ పూజలు హోమముల అనంతరం పాలరాతి శిలా శ్రీ సాయిబాబా, గణపతి, దత్తాత్రేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ జరగనుంది. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటల నుంచి భారీ అన్న సమారాధన నిర్వహించనున్నారు. కావున భక్తులు ఈ ప్రతిష్ఠ మహోత్సవాలకు వేలాదిగా హాజరై స్వామి వార్లను దర్శించి బాబా కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు పి.వి.ఎస్.రాంబాబు, కె.రవి కుమార్ కోరారు.

# కొండపల్లి బొమ్మ ఖ్యాతిని చాటిచెప్పేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్

### - పర్యాటకులకు మధురానుభూతిని మిగిల్చేలా ప్రత్యేక ఏర్పాట్లు - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):** హస్త కళాకారుల చేతుల నుంచి జీవం పోసుకొంటూ దేశ, విదేశాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కొండపల్లి బొమ్మ ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా.. వన్నె తగ్గని సృజనాత్మక సంపదను భావితరాలకు అందించేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.గురువారం కలెక్టర్ లక్ష్మీశ వివిధ శాఖల అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లిలో పర్యటించారు. హస్తకళాకారుల సొసైటీ భవనాన్ని పరిశీలించి, చేపట్టాల్సిన పనులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందేందుకు అపార అవకాశాలున్నాయని.. భౌగోళిక, ఆధ్యాత్మిక, చారిత్రక, సాంస్కృతిక ఔన్నత్యమున్న జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా ప్యాకేజీలకు కూడా రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా శతాబ్దాల చారిత్రక వారసత్వానికి సజీవ సాక్ష్యంగా ఉన్న కొండపల్లి బొమ్మ విశిష్టతను పర్యాటకులకు చాటిచెప్పేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.బొమ్మ చారిత్రక వైభవం, బొమ్మల తయారీకి ఉపయోగించే తెల్ల పొణికి చెక్క, అత్యంత ప్రాచుర్యం పొందిన బొమ్మలు తదితర విశేషాలను కళాకారులు కళ్లకు కట్టినట్లుగా ప్రత్యక్ష అనుభూతి పొందేలా పర్యాటకులకు వివరించేందుకు ఈ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, జిల్లా పర్యాటక అధికారి శిల్ప, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

# భూసారం పెంచేందుకు వర్మీ కంపోస్టు ఎరువు దోహదం

- ఎంపీడీవో టి.స్వర్ణలత
- రైతు బజార్ లో వర్మీ కంపోస్టు ఎరువు విక్రయాలు ప్రారంభం
- వర్మి కంపోస్ట్ విక్రయాలకు అనూహ్య స్పందన
- తొలి రోజు 525 కేజీలు విక్రయం



**హనుమాన్ జంక్షన్/గన్నవరం, ఏప్రిల్ 10(వార్తాప్రభ)**వర్మీ కంపోస్టుల ఎరువుల వాడకం వల్ల భూసారం పెరుగుతుందని, విక్రయాలతో పంచాయితీలకు ఆదాయం చేకూరుతుందని గన్నవరం ఎంపీడీవో టి.స్వర్ణలత అన్నారు. స్థానిక రైతు బజార్లో పలు పంచాయితీలలో తయారు చేసిన వర్మీ కంపోస్టు ఎరువులను గురువారం విక్రయాలు చేపట్టారు. ఈ సందర్భం గా ఎంపీడీవో స్వర్ణలత మాట్లాడుతూ వర్మీ కంపోస్టు ఎరువు వాడటం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. మొక్కలకు సేంద్రియ ఎరువు చాలా మ పంచిదన్నారు. ఇది నేలను గుల్ల పరుస్తూ భూసారాన్ని పెంచుతుందన్నారు. వర్మీ కంపోస్టులో పండ్లు, కూరగాయల ఉత్పత్తికి సహాయపడే పోషకాలు పుష్కలంగా ఉంటాయన్నారు. ఎరువు వాడటంతో రుచి, మెరుపు, నాణ్యతను మెరుగు పరుస్తాయన్నారు. తటస్థ పీహెచ్ కారణంగా వర్మీ కంపోస్టు ఆమ్లతను పెంచుతుందన్నారు. మొక్కలకు అవసరమైన పోషకాల నత్రజనిని, పొటాషియం, కాల్షియం, మూలకాలు కలిగి మొక్కల పెరుగుదలపై అద్భుతమైన ప్రభావాన్ని చూపిస్తాయన్నారు. తొలిరోజు 525 కేజీల కంపోస్టు ఎరువు విక్రయాలు జరిగినట్లు కార్యదర్శులు తెలిపారు. ఈవోపీఆర్డీ భారతి. పంచాయితీ కార్యదర్శులు చెన్నకేశవులు, సరోజిని, సీహెచ్ ప్రసాద్, లక్ష్మణరావు, భార్గవ్, ప్రసాద్, నాగలక్ష్మీ, మారుతీ ప్రసాద్, పంగిడయ్య, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి బిడ్డ పాలు సమరక్షణ గురించి ప్రత్యేక అవగాహన సదస్సు....



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 10( వార్త ప్రభ)** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలులో రెండో సెంటర్ లో అలాగే మండలం లోని లింగాగూడెం,అనిగండ్లపాడు గ్రామంలో ఐసిడిఎస్ చిలకల్లు ప్రాజెక్ట్ అధికారిని సిడిపిఓ లక్ష్మీ భార్గవి మరియు ఏసి డిపో నాగమణి ల ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో ఏడవ పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమం గురువారం అంగన్వాడి వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. అదే విధంగాఈ కార్యక్రమం ఉద్దేశం ప్రకారం తల్లి తీసుకోవాల్సిన జాగ్రత్తలు1000 కేర్ అంటే1000 రోజుల సంరక్షణ అంటే ఒక స్త్రీ గర్భం దాల్చిన దగ్గరనుంచి బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చేవరకు తీసుకున్న సంరక్షణ 1000 రోజులు సంరక్షణ అంటారు.ఈ కార్యక్రమంలో తల్లి బిడ్డ పాలు సమరక్షణ గురించి ఒక గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పిల్ల తల్లులకు పిల్లలకు పాలు సంరక్షణ ఎంత ఇవ్వాలి అనే దాని గురించి తగు జాగ్రత్తలు గురించి తెలిపారు.అంతేకాక పెద్దలకు తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి వివరించి వాళ్ళు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, వెల్ఫేర్ ఎమ్మెస్ లు, ఎం ఎల్ పి హెచ్ ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతనంగా అభివృద్ధి చెందబోతున్న పాయకాపురం పార్కులో బోరింగ్

### పార్కుల అభివృద్ధిపై సంయుక్త పరిశీలన



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పాయికాపురం ఎల్బీఎస్ నగర్ లో నూతనంగా అభివృద్ధి చెందబోతున్న పార్కు బోరింగ్ పనులు చేపట్టారు ఇంజనీరింగ్ సిబ్బంది. గురువారం సాయంత్రం ఇంజనీరింగ్ ఇంచార్జి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, డెప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్ ఆ పనులను సంయుక్తంగా పరిశీలించారు.ప్రజలకు మరింత అహ్లాదకరమైన వాతావరణం పెంచేందుకు నూతనంగా పార్కులను అభివృద్ధి చేస్తున్నారు విఎంసి సిబ్బంది అందులో భాగంగా పైకాపురం ఎల్బీఎస్ నగర్ లో నూతనంగా పార్క అభివృద్ధి పనులు చేపట్టారు విఎంసి అధికారులు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు గ్రీనరీ, వాకింగ్ ట్రాక్, ప్లే ఐటమ్స్ తో ఈ పార్క్ ని అభివృద్ధి పరుస్తున్నారు.

## తల్లి పాలు వల్లే బిడ్డకు అరోగ్యం

### -ఐసిడియస్ అధికారిణి విజయఫ్లోరెన్స్



**గుడివాడ :ఏప్రిల్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆహరం వైవిద్యం కేవలం తల్లిపాల వల్లే సాధ్యమౌతుందని ఐసిడియస్ అధికారిణి విజయఫ్లోరెన్స్ అన్నారు. స్థానిక ఆరోవార్డు - 2, 3 మరియు స్కావెంజర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో పోషకాహార పక్షోత్సవాలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి (సిడిపిఓ) ఏ. విజయ ఫ్లోరెన్స్ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహాన కల్గించారు. 0 నుండి 6 నెలలు నిండే వరకు బిడ్డలకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కె. నాగజ్యోతి, తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డాది నాగరాజు, అరేపల్లి పాండు, ఎంఎస్‌కే మేడమ్ ఎస్. నాగమణి, ఏ.ఎన్.ఎం వెంకటలక్ష్మి, ఆశావర్కర్లు అంగన్‌వాడీ టీచర్స్ టి. దుర్గకుమారి, ఎండి నగీన, జి. రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చినపాండ్రకా లోపోషకాహార పక్షోత్సవాలు



**కృత్తివెన్ను :ఏప్రిల్ 10 (వార్తాప్రభ ప్రతినిధి** కృత్తివెన్ను మండలంలోని చిన పోషకాహర పాండ్రకా బిసి అంగన్వాడి సెంటర్ నందు పోషకాహార పక్షోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ బి శ్యామల గౌరి మాట్లాడుతూ పిల్లలు ప్రతి నెల కూడా బరువు ఎత్తు తీసి అంగన్వాడి సెంటర్లో నమోదు చేసి పిల్లలు ఏ గ్రేడ్ లో ఉన్నారో తల్లిదండ్రులకు తెలియపరుస్తారని, తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించాలని తెలియచేశారు. మహిళా సంరక్షకురాలు హాలీమున్నీస మాట్లాడుతూ బరువు తక్కువ ఉన్న పిల్లల ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ వహించాలని, నేటి సమాజంలో ఊబకాయం కూడా అతిపెద్ద సమస్యగా ఉందని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త వెంకటేశ్వరమ్మ హెల్పర్ లక్ష్మీ ప్రసన్న గర్భవతులు బాలింతలు పిల్లల తల్లులు పాల్గొన్నారు

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188